మా యింటికి ఆయన వస్తున్నట్టు వర్తమానం వచ్చింది.

ఆయన పచ్చని పసిమి. పెదాల బిగింపులో కనిపించే పట్టుదలకు పాయింటర్‌లా వుంటుంది ఆ సూది ముక్కు. తల ముందు భాగంలో జుత్తు కొద్దిగా నెరవనిచ్చాడని చెప్పుకుంటారు. అది నిజమే అయుండాలి. ఏ యింటికి వెళ్తే ఏ బట్టలు వాడాలో యింట్లో ఏ బట్టలు వాడాలో కూడా ఆయన స్వయంగానే ఆలోచిస్తాడు గదా!

పోతే—

# ప్రపంచమొక పద్మవ్యూహం

## వివినమూర్తి

స్వంత యింటిలో ఆయన పెత్తనానికి కొద్దిపాటి వ్యతిరిక్తత వుంది. అన్నదమ్ములలో ఒకరంటే ఒకరికి పడకపోవడం వలన ఆయన నెరిగేస్తున్నాడు. కంచీ పుచ్చుకు పెత్తనం చెలా యించాలన్న ఉబలాటం ఆయనకీ వుంది. అయినా మంచి మాటల్తో భేదోపాయాలతో పని జరిగిపోతున్నంత కాలమూ- - ఆ సరదా నయిపు పొదల్చుకోలేదు.

ఆయన మా యింట్లో పనిగట్టుకుని కాలు పెట్టి పదేళ్ళు దాటింది. అయినా ఏ పెళ్ళిలోనో మేము కలుసుకోడమూ వుంది. మాటామాటా కలుపుకోడమూ వుంది. విసురుకోడమూ వుంది. నా హోదాను బట్టి అందర్లాగే ఆయనా నా మాటని కొట్టెయ్యకపోడమూ వుంది.

ఆయనకున్న భూవసతి తక్కువదేం కాదు. భూవసతి ఒక్కటే మనిషి హోదాను, సత్తాను నిర్ణయించే రోజులు వెళ్ళిపోయాయి. ముందస్తుగా పెట్టుబడి వుండాలి. పది మంది నీ మాటమీద వున్నారన్న పేరు వుండాలి. కొత్తకొత్త ఆయుధాలున్నాయన్న పుకారు వుండాలి. చుట్టూ జరిగే ప్రతి చిన్నాపెద్దా గొడవలోనూ జోక్యం వుండాలి. ఒకటికి పదిసార్లు పెద్ద మనిషితనం గురించి చెప్పించుకోడం వుండాలి. గురుడికి యీ పద్ధతులన్నీ కొట్టిన పిండి. అయితే తన లిమిటేషన్సూ తెలుసు. అందుకే నా హోదాకు చేరుకోవాలన్న పేరాశేం లేదు. 'ఉన్నదల్లా తన యింటిలోనూ తన వూళ్ళోనూ పెత్తనం గూర్చిన ఆలోచనే! సొంత యింట్లో స్థిరమున్నపుడే కదా ఎవడయినా పొరుగింటికి ఎగబడతాడు!!

సరే వస్తున్నాడు! మా యింట్లో పద్ధతులు మావి! మాది సిస్టమేటిక్! వచ్చేవాళ్ళలో అప్పులకొచ్చేవాళ్ళుంటారు. ఆసరాకి వచ్చేవాళ్ళుంటారు. అడుక్కోటానికి వచ్చేవాళ్ళుంటారు. మాతో పడనివాళ్ళు కూడా వాళ్ళతో పడనివాళ్ళకి మాతో పడకపోయినప్పుడు రాకాపోకా ఏర్పాటు చేసుకుంటుంటారు కదా! వాళ్ళకి మాతో ఎప్పుడు ఏ విషయంలో పడకపోయినా— మా యింటికి వచ్చినపుడు మేం కొంత బాగా గౌరవించాలి. మా సొంత విషయాలు కొంత చెప్పాలి. మా పద్ధతులలో మంచీ చెడుల గూర్చి స్వేచ్ఛగా మాట్లాట్టానికి కొంత అవకాశం యివ్వాలి. తప్పదు గదా! లోకంలో అందరూ మనం తలచినట్టు మాట్లాడుతారా! మాట్లాడరు. ప్రతి వాడూ మనం ఆశించినట్టు వుంటాడా? కొంత వుంటాడు. కొంత వుండడు. ఎవడు ఎంత మేరకు వుంటాడో మనవూ వాడిని అంతమేరకు దగ్గరకు రానివ్వాలి. రాకపోతే వచ్చేలా చేసుకోవాలి. మిగిలినమేర మనం కొంత అర్థం చేసుకుంటు న్నట్టుంటేనే వాడు మనని నమ్ముతాడు! దానా దీనా— ఆ వచ్చే మనిషికి ఎలాంటి గౌరవం యివ్వాలో మేము ముందుగానే నిర్ణయించుకొంటాం!

ఆ పద్ధతిలో భాగంగా మా ఆవిడని సంప్రదించాను—

"ఎవరండీ వస్తున్నారూ......? అంది బద్ధకంగా.

చెప్పాను.

చెప్పొద్దూ! మా ఆవిడదంతా అదో పద్ధతి. ఆవిడ పూర్తిగా నా అదుపులో వుంటూనే నన్ను కూడా అదుపు చెయ్యగలనన్నట్టుంటుంది. ఏ విషయాన్నయినా చక్కగా పద్ధతిగా విడదీసి మాట్లాడడంలో నేర్పు ఆవిడ సొత్తు. ఎవరికి ఏ విషయం ఎలా ఎంతవరకు చెప్పవచ్చో, తెలియనియ్యవచ్చో ఆవిడకి పూరాగా తెలుసు. పొరుగింటిలో ఆకలితో మాడి పోడం గురించి గానీండి... యిరుగింటిలో నెత్తురు పగలటమే అననీండి... తానెలాంటి ఉద్రేకానికీ లోనవకుండా వినే వాళ్ళను ఉద్రేకపరిచేలా తెలియజెయ్యటంలో ఆవిడకెలాంటి పక్షపాతమూ వుండదు. ఎవరికెవరు అప్పున్నారో, ఎవరింటికి ఎవరు ఎందుకు వెళ్ళారో ముందుగా ఆవిడ నోటమ్మటే బయటపడుతుంది. నోటి వ్యవహారమంతా ఆవిడే చూసు కుంటుంది. ఆవిడ యంత్రాంగమే వేరు. చాలా తియ్యని గొంతు, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సౌహార్ద్రతలకి ఆ గొంతు మచ్చులా వుంటుంది. ఆవిడ ప్రశ్నలు వేస్తూనే వుంటుంది. తనకి కావల్సిన విషయాలు రాబట్టేస్తూనే వుంటుంది. ఆవిడ మా యింటి గుట్టుకూడా దాచదంటారు. కాని— ఆవిడ నా గుట్టు దాచదు. ఈ యింటి పద్ధతులలో గుట్టు మాత్రం బయటపడనియ్యదు. నా గుట్టు గురించి కూడా అందంగా ఆకర్షణీయంగా— అదంతా నిష్పక్షపాతానికి నిదర్శనమన్న ట్టుగా చిత్రిస్తుంది. అదే పొరుగింటి గుట్టు అయితే ఎంతో భయానకంగా చీదర కలిగేలా విశ్లేషిస్తుంది. ఆవిడదే న్యాయ దృష్టి సుమా— అనిపింపజేస్తుంది. మా యింట్లో నా పెత్త నానికి ఆవిడవల్ల అప్పుడప్పుడు చిన్నచిన్న చికాకులు ఏర్పడు తుంటాయి. నీతీ— అవినీతీ, విధీ—బాధ్యతా వంటి విష యాలమీద ఆవిడ యిచ్చే వివరణలను మరీ మొరటుగా తప్ప ఎవరూ ఎదుర్కోలేరు. మా యింటి పద్ధతులకి కనిపించని కాపు ఆవిడ నోరు.

నా అభిప్రాయం సులువుగానే పట్టేసింది.

"ఆయనకి మన రైసుమిల్లు చూపిస్తే చాలనుకుంటాను" అంది.

"అదేం? మన దాళవా భూములో?"

ఆవిడ నవ్వి—

"ఆ వేపు నించి వచ్చేవాళ్ళందరికీ మన భూములూ, రైతులూ చూపించనక్కర్లేదు. బెల్లాన్ని కుండల్లో వండేవాడికి పెనాలు చూపించాలి గాని... ధాన్యాన్ని రోట్లో వేసి దంచే వాడికి ఎందుకండీ...?"

"అలాగంటావా...! మరి మనం స్టేషనుకు వెళ్ళాలా? బండి పంపిస్తే చాలా? మనూరు దాకా ఆయన బండి జేయించుకు వస్తే మనం ఊరి మొగదల నిలబడి ఆహ్వా నించాలా? మన యింటి ముందు బండి ఆగాక గుమ్మంలో నిలబడి ఆహ్వానిస్తే చాలా? ఇదేమయినా ఆలోచించావా?"

ఆవిడ ఆలోచించింది. అందుకు తార్కాణంగా కళ్ళు చిలికించింది.

"—వచ్చేవాడి పొజిషనెలాంటిదయినా— భూమీ పుట్రా వున్నవాడు. ఆయన ప్రాంతంలో ఆయనా నోరున్నవాడే! పోతే ఒక్కటే! యిన్నాళ్ళూ ఆ ఊదువుల సుందర సుబ్బ రామయ్య కుటుంబంతో రాసుకుపూసుకు తిరిగాడు. వీలున్న ప్పుడల్లా వాళ్ళ వంక భుజం కాసాడు. యిప్పుడయినా మారిపోయాడనీ మారిపోతాడనీ నేను అనుకోను. పోతే— ఆ సుబ్బరామయ్య వేపు మనిషి కోరి మన యింటికి వస్తానంటే మనం కొంచెం మర్యాజెయ్యడమే మంచిదనుకుంటాను! అలాగని మనమేం మేనాలు పంపి బోయీలు ఏర్పాటు చెయ్య నక్కరలేదు."

"అంతేనంటావ్!"

"బావుంది! నా అభిప్రాయం నేను చెప్పాను. చెప్పడం వరకే నా వంతు. వినకపోయినా నేనేం బాధపడను. విని— ఎటునించి ఏది వచ్చినా అదిగో ఆవిడ అలా చెప్పిందీ— యిదిగో యిలా అయిందీ— అంటే మాత్రం సబబు కాదు!"

నిజమే! డేటా యివ్వడమే ఆవిడ వంతు! డయాగ్నసిస్ నీదే అనుకున్నాను. అయితే ఆవిడని వాగనివ్వడంవల్ల ఓ నెసులుబాటుంది. నోరంటూ తెరిచి వాగటమంటూ అల వాటయాక ఒక్కోసారి చిరాకునో పరాకునో ఒళ్ళు మరిచి



పోనీస్లే! మనం లాగినట్టే ఎదుటివాళ్ళూ అర్థాలు లాగవచ్చు గదా! అటువంటి ఏదయినా వస్తే మనం మన స్టాండ్ తేల్చు కోడం సులువవుతుంది గదా!

ఆ రాత్రి భోజనాలయ్యాయి.

దక్షిణ వెరిపిలో పురుల దగ్గర మంచంమీద నడుం వాల్చి చుట్ట ముట్టించాను. మా రెండో వాడికి కవురంపాను.

మా పెద్దాడు వట్టి బండ వెధవ!

ఉరేయ్! పోయి ఫలానీ వాడికి ఓ వాకిరేవు పెట్టి రారా- అంటే చాలు! కాల్చి మరీ వస్తాడు. వాడికి కావల్సిందల్లా మస్తుగా తిండి! ఫూటుగా మందు! చేతికి ఓ కర్రో కత్తో పయోళ్ల దగ్గర వుండని రకం యివ్వాలి! అంతే! ఒక్కో ప్రాణి - ఒక్కో పనికి పుడుతూంది గదా! వాడు అందుకు పుట్టాడు! ఆ పని చేస్తున్నాడు!

ఇక రెండోవాడు...!

వాడి అలికిడే తెలుస్తుంది గాని నోరు వినిపించదు. చెయ్యి కనిపించదు. మా చుట్టుపక్కల వాడి గురించి మాటాడుకోని వాళ్లుండరు. ఏ కొంప చీలిపోయినా ఎవడు పెత్తనం మంచి దిగిపోయినా - మా వాడిని తలుచుకుంటారు. హఠాత్తుగా ఎవడయినా చచ్చినా - వాడిక్కడే ఎక్కడో వుండుంటాడు - అనుకుంటారు. వాడికీ మా ఆవిడకీ మధ్య కొన్ని అండర్‌స్టాండింగ్స్ వున్నాయి! నిజం చెప్పొద్దూ! అది నాకు చికాకే! ఎంత తల్లీ కొడుకులయినా - చెట్టంత మనిషిని - ఇంటికి పెత్తనం చేస్తున్నవాడిని - ఒకరికి తాళి గట్టిన వాడిని - మరొకరికి జన్మ నిచ్చిన వాడిని - నన్నే అపుడపుడు వెనకబెట్టేయడం - పద్ధతి కాదు గదా! సర్లే! వాళ్లనలా తయారు చేశాను గనుగ - యిదంతా ఓ గేమ్ - అని సరిపెట్టుకుంటూంటాను!

మా రెండో కుర్రాడు వచ్చి ఓ కుర్చీ వేసుక్కూర్చున్నాడు.

''- ఇంద్రగంటాయన వస్తున్నాడు..''

''తెలుసు-''

''ఎందుకూ...?''

''ఆయన పొలంపక్క నక్కా నాగాలున్నాడు.''

''మన మనిషి.''

''అదే! వాడు ఈ మధ్య స్థిరపడుతున్నాడు. ఆ మధ్యన వాడి కుటుంబ మంతా తలోదారీ అయింది. మంచి మాటలతో పెత్తనం చెలాయించాలను కున్న అన్నయ్యలని ఓ వంపు వంచేసి కుక్కిన పేనుల్లా చేసి మరీ వచ్చాడు కంచీ పట్టుకుని పెత్తనంలోకి...! పెత్తనం సాగుతోంది. అన్నల నోరు కట్టేసాడు! బండి బాట తగువులోనే అన్నలంతా

## మాటలు మరణించిన లోకంలోంచి...



మరణాన్ని మించిన నిశ్శబ్దం
నన్ను హత్య చేయాలని వెంటాడుతోంది
చల్లని చలిగాలి నా చెవిలో
సముద్రాన్ని తోడి పోస్తోంది
నా పంచ ప్రాణాలూ మంచు ముక్కల్లా
గట్టిపడుతూ కరిగిపోతూ
రోడ్లపై దొర్లుతున్నాయి

నిశ్శబ్దం నన్ను నింగికెగరేస్తోంది
ఆకులు మరణిస్తూ మరణిస్తూ నన్ను శపించి
పోయాయి
సముద్రాలన్నీ గడ్డకట్టినట్లు
నా గుడ్డి కన్ను చివరి శ్వాస పీలుస్తున్నట్లు
కత్తి మొన క్రింద కోడి పెట్ట గొంతు నిలిపి
నిల్చున్నట్లు
నా కాళ్ళ క్రింద గట్టిపడ్డ మంచుకింద
నీటి ముక్క కదుల్తోంది
నీటిలో చిక్కుపడ్డ రొట్టె ముక్క నలుగుతోంది

పెదాలకి ఎర్రరంగు పూసుకున్న
ఎర్రతోలు మచ్చల పులులే నర్దిక్కులా-
కోడి పెట్టలా పొడుస్తున్నారు నా హృదయాన్ని
నీళ్ళలో గడ్డకట్టిన మంచులో
నలుపు తెలుపులు కల్సిపోతూ కరిగిపోతూ
కనపడ్డా
అదృశ్యంగా అరగని కరగని ఈర్ష్యాసూయలు
ఆకాశాన్నించి విష సర్పాల్లా వ్రేళ్ళాడుతూనే
వున్నాయి
నిశ్శబ్దాన్ని కౌగిలించుకోమని వేధిస్తున్నాయి
వీధి వీధినా నాపై అత్యాచారం చేస్తున్నాయి
ఇక్కడ ఇప్పుడు నేనొక
యుద్ధంలో చిక్కుపడ్డ వెర్రి సిపాయిని
ఎండిపోయిన చెట్టు క్రింద
నీడ కోసం వెతుక్కుంటున్న అమాయకుణ్ణి
పచ్చని చిగుళ్ళ కోసం కలవరిస్తున్న పసిబాలుణ్ణి
ఆవు పొదుగు పాల కోసం
అర్రులు చాస్తున్న అర్భకుణ్ణి!

ప్రస్తుతం వీధి వీధినా
మరణాన్ని మించిన నిశ్శబ్దం
నన్ను హత్య చేయాలని వెంటాడుతోంది!

('కెనడా' శీతల బిగి కౌగిలిలో ఇరుక్కున్న బాధలో-)

- డాక్టర్ సుమనశ్రీ

అప్రతిష్ట పాలయ్యారని. తగువుకి దిగదల్చుకోలేదు వక్కావాగాలు—"

"అవును! గుర్తుంది!"

"......"

మళ్లీ ఆ బండి బాట తగువేమయినా వస్తుందంటావా?"

మా రెండో వాడు కాస్త ఆగి అన్నాడు.

"ఈయన వేరు! ఈయన పద్ధతి వేరు! ఒంటరి మనిషి! పిడను నమ్మడు. కొడుక్కి పెత్తనం యిస్తాడని అనుకుంటారు గాని - ప్రాణం పోయే దాకా యివ్వడు. తన పెత్తనం నిలబడడానికి కొడుకు ఎంతవరకూ వుపయోగపడతాడనే ఆలోచిస్తాడు గాని - తనని మించి కొడుకయినా ఎదగటానికి ఒప్పుకోడు. గుండెవిప్పి నిజం మాట్లాడడు. హాస్యానికి కూడా ఆశ్చర్యపోడు. ప్రాణం మీదకు వచ్చినా మొహం మీదకు కోపం తెచ్చుకోడు! ఆ మనిషి, ఆలోచనలనీ, చర్యలనీ అంచనా వేయడం అంత సులువు కాదు...."

"ఆ ప్రేమయినా కావాలా—?"

"అదొద్దంటాడా? ఊరూరా అప్పులే; యిస్తే అప్పుగా నయినా తీసుకుంటాడు - సాయంగా నయినా పుచ్చుకుంటాడు-" అయినా - ఈ మధ్యనే గదా మన సహకార పరపతి సంఘం నించి పెద్ద మొత్తాన్ని గ్రాంట్ చేయించాంగదా-"

నేను కాస్త ఆగి—

"అయితే అటు బండి బాట తగువూ కాక యిటు అప్పూ కాక...?"

"కాదని నేను అనడం లేదు. వచ్చేదాకా ఖచ్చితంగా తేలనీడు! అంతే!"

"సుబ్బరామయ్యతో ఏమయినా చెడిందా?"

"ఊదుపుల షుందర సుబ్బరామయ్య - చెడనిస్తాడా? మనతో పోటీ: మన పద్ధతులు మంచివి కావు - అమానుషమైనవి - అంటాడు! ఇంట్లో ఈగను కూడా కదలనీడు! మనలాగే వ్యాపారాల్లో వేలుపెడతాడు! మన లాగే వాళ్ల పెద్దాడికి క్రర పెత్తనం యిస్తాడు. రెండోవాణ్ణి నాలాగే తిరగటం నప్పాడు. మహా తమాషాగాడు! మాటల జగ్గరీ...! అలాంటాడు ఇంద్రగంటాయన్ని జారిపోనిస్తాడా. పైగా ఈయన భూముల మీద బోర్లంత మదుపు పెట్టాడు.

"కొంపదీసి సుబ్బరామయ్యే పంపుతున్నాడంటావా?"

"కాదు."

అంత స్పష్టంగా చెప్పటమే వాడి పద్ధతి. చుట్టపొగ పీలుస్తూ——

"మనం యివ్వాల్సిన గౌరవాల మాటేం చెపుతావు?"

"స్టేషన్ దాకా వెళ్లక్కర్లేదండీ...! ఊళ్లోకి వచ్చాక మాత్రం మన వీధి కొసకు వెళ్లి నిలుచుంటే చాలు! ఏదయినా తక్కువయిందని ఆయన సునుసుకున్నా - అమ్మ వుంది గదా ఊరూ వాడా ఊదర గొట్టెయ్యడానికి! అన్నీ ఆవిడే సర్దేస్తుంది...."

"సరే మరి."

వాడు వెళ్లిపోయాడు..

అయిదు నిమిషాల్లో నాకు గాఢమయిన నిద్రపట్టేసింది. అందరి సమస్యల బరువూ మోసేవాడికి - అందరిలాగా నిద్రెలా పడుతుందని అనుకుంటారు గాని కుటుంబమంతా చెప్పుచేతల్లో వున్నంతకాలం ఎందుకు పట్టదూ? మహ చక్కగా పడుతుంది.

## 2

ఆ రోజు రానే వచ్చింది.

స్టేషనుకి రానందుకు ఆయన మొహంలో రంగులు మారాయని ముందే తెలిసింది. మన నుంచి కొంత గౌరవాన్ని ఆశించాడని స్పష్టమయింది.

నేను వీధి మొగదలే ఎదురెల్లాను.

వెంటనే బండిలోంచి దిగాడు. రెండు భుజాలు పైకెత్తి రెండు దండలూ కాస్త దగ్గరగా నొక్కుకుంటూ కొద్దిగా తలనీ మరికొంత నడుంనీ వంచి చూపులు దించకుండా తన రెండు చేతులనీ జోడించి నుదిటికి కాస్త చేరువగా ఆనించాడు.

నేను తక్కువ తిన్నానా?

ఆయన కోణాలన్నింటికీ మెరుగులు దిద్దుతూ నేను దణ్ణం పెట్టాను. మనిషి ఎదుటపడ్డాక హోదా దేముంది? అయినా ఎదుటి మనిషిని గౌరవించడంలోనూ ఓ హోదా వుంది. పైగా ఆయన మనలాగే పెత్తనం చేసే ప్రాణి గదా!

"రండి రండి బావగారూ!" అంటూ ఆయన రెండు చేతులూ నా చేతుల్లోకి తీసుకున్నాను. చిరునవ్వుతో నడిచాం.

మహానటులెవరో మహానటులకే తెలుస్తుంది. ఎదుటి వాడూ మనం వేసిన పాత్రే వేస్తూంటే నటనలో తప్పులు తెలిసినంత సులువుగా మరో పాత్ర వేస్తే తెలీదు గదా!

ఆయన పూరాగా పిల్కులో వున్నాడు. గొప్ప గుంభనంగా కనిపిస్తున్నాడు. మా వూళ్లో తిప్పాను. మా రైతులంతా నే గీసిన గీతల మధ్య ఆయనని బాగానే గౌరవించారు. కొత్త వంగ విత్తనాల గూర్చి చాలా కుతూహలం ప్రదర్శించాడు. పడిపోతున్న మా ఊరి కోట శిథిలాలను చూపించాం! చనిపోయిన వాళ్ల చాతుర్యం, మా గత చరిత్ర వైభవం తెలియాలి గదా! పొగాకు నిలవకి మేం కనిపెట్టి కడుతున్న కొత్త డాబా చూపించాం! మా వర్తమాన అభివృద్ధి తెలుస్తుంది గదా!

ఆ సాయంకాలం తిరిగి వస్తూంటే మేం కొత్తగా కొన్న మైసూరు గిత్తలకు దాణా పెట్టే కుర్రాడు గుమ్మంలో ఎదురయాడు. వాడిదీ ఆయన ఊరే! అందరం పడక కుర్చీలలో కూర్చున్నాం! ఆ కుర్రాడిని పిలిచాడు.

"ఏరా అబ్బాయ్! మా వూరి మనిషివి - నీకిక్కడ పట్టెడన్నమే దొరకదా?-" ఆ గిత్తలను మేపడం అక్కడా చెయ్యొచ్చుగదా-?" అన్నాడు.

ఆ కుర్రాడికి మా నీళ్ల బాగా వంటబట్టాయి.

స్వేచ్ఛగా నిర్భయంగా అన్నాడు - " అయ్యగారో!

మనూళ్లో పనీ తిండీ లేకే గందా. ఇందంటేందంట దేవుళ్లాడతన్నాం-''

"పరిస్థితులు ఎప్పుడూ ఒక్కలాగే వుంటాయిటోయ్, అప్పట్లో కరువూ కాటకం! మన సొంత భూములన్నీ దావాల్లో ఏడిసేవి-" మేమే యిబ్బందుల్లో వుంటే మిమ్మల్నేం చూడగలమోయ్, యిప్పుడా పరిస్థితి మారింది - మీలాంటి పనిమంతుల అవసరం మాకూ వుంది. మా సాయం మీకూ వుంటుందోయ్! - జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి-

ఆ కుర్రాడు ఏమంటాడో నాకు పూరాగా తెలుసు-

"మీరన్నదంతా నిజమేనండయ్యగారో! కన్నూర్నీ, కన్నోర్నీ మరవడం తప్పేనండి. కడుపు నిండకపోయాక కబుర్లు కడుపు నింపవు గందండీ-? నన్నే తీసుకోండి. యీ గిత్తలు మేపడంలో నాను మంచి పనోడినండి! తవరికి ఈ గిత్తలే లేనపుడు నన్నేం చేసుకుంటారండి? తీరా... తమరు ఏదోలా గిత్తలు అమర్సుకున్నారనుకోండి- మీ సుట్టమో పక్కమో ఆ పని తన్నుకుపోదని గారంటేముందండి? ఏదోలా నన్ను పనిలో ఎట్టుకున్నారనుకోండి- నా పని నన్ను జేసుకోనిత్తారంటండి? అడ్డమయిన పనుల్లోకీ దూర్చి నన్ను బతకనిస్తారంటండి?''

అంత పచ్చటి మనిషి మొహమూ ఎర్రగా అయిపోయింది.

ఆ కుర్రాడి మాటలన్నింటినీ మా ఆవిడ నోరు దాటనీలేదు.

ఆ రాత్రి భోజనాల దగ్గర మంచి ఏర్పాట్లు జరిగాయి.

ఆయన తిండి చూస్తే సవ్వొచ్చింది! చెప్పొద్దూ ఫక్తు శాకాహారిలా కనిపిస్తాడు. గారెలూ పులిహోరా వగైరాలన్నీ- తనకి ఇష్టమవునో కాదో [illegible]- మా అతిథులను ప్రత్యేక శ్రద్ధతో గౌరవిస్తున్న పంథాలో రుచి చూశాడు. పరిశీలనగా చూస్తే ఆ పళ్ళు మాత్రం- మెత్తని మాంసం ముక్కలని చీల్చడమే కాకుండా గట్టి ఎముకలని కూడా గిరిగిరి, తిని తిని అరిగినట్టుగా తెలుస్తుంది. తనకి మాంసం తినే సరదామో అలవాటో వుందని చెప్పకుంటే తప్పా-? అన్నింట్లోనూ మాయే! ఇలాంటాళ్ళ గురించి మా ఆవిడ జోగ్గా అంటూంటుంది- వీళ్ళకు పంది-కుక్క-కోడి-వగైరాల మాంసాలు ఎలా వుంటాయో తెలియడ మటుంచండి- నరమాంసం ఎలా వుంటుందో ఏ నరుడి మాంసం ఎలా వుంటుందో కూడా బ్రహ్మాండంగా తెలుస్తుంది లెండి-




భోజనాలయ్యాక ఆయన గౌరవార్థం కూచిపూడి భాగోతం ఏర్పాటుచేసాం! వాళ్ళ వూరు వెళితే తోలుబొమ్మలాట పెట్టడా-? ఏం చేస్తాం ? అందులో వూచిక పుల్లంతయినా మనకి తెలీకపోయినా ఆమూలాగ్రంగా తెలుసన్నట్టు సొల్లు వాగుడు వాగాల్సిందే గదా! ఓ యింటికి పెత్తనం జేసినంత మాత్రాన సకల విషయాల్లోనూ సమస్త పాండిత్యమూ వుంటుందా? వుండాలా-? ఉన్నట్టుగా మసలాలి. పోనీ- ఈ వినోదాలన్నీ- వర్తమాన కాలంలో చెలామణీలో వున్నవా-? అమ్మమ్మ!! గౌరవార్థం ఏర్పాటు చేసిన వినోదాలన్నీ ఎంత పురాతనంగా వుంటే అంత గొప్ప!

ఆ మానవుడికి కూచిపూడి తూర్పూ పడమరా కూడా తెలీవు. పేరు కూడా వినుండడు! వాళ్ళ ప్రదర్శనను ఆస్వాదించలేకపోతే మమ్మల్ని గౌరవించలేకపోయినట్టే గదా! చాలా బాగా ఆస్వాదించగలిగినట్టు చాలా బాగా నటించేందుకు చాలా బాగా ప్రయత్నించాడు! చెప్పొద్దూ! ఆ కష్టం నాకూ తెలుసు! అయినా తప్పదు! పెత్తనాలు చేసే ప్రాణుల కష్టాలలో అదో భాగం! ఊదుపుల వారయినా అందుకు మినహాయింపు గాదు-

ప్రదర్శన పూర్తయింది.

మా పక్కలూ మంచాలూ మిద్దె మీద ఏర్పాటుచేశారు! ఇద్దరమే వున్నాం- అదీ యిదీ మాటాడుతున్నాదాయన.

తాను చనువుగా మాట్లాడుతూనే వున్నాడు. చనువుగా మాటలాడడానికి నాకు అవకాశం ఇస్తున్న ధోరణి చూపిస్తున్నాడు.

ఇం[illegible]గంటాయనకి- భగవంతుడి మీద నమ్మ[illegible]-


తిరుపతి తిరుపతి తిరుపతి తిరుపతి తిరుపతి తిరుపతి తిరుపతి తిరుపతి

# ఇంటర్‌నేషనల్ బుక్ సెంటర్

ఫోను : 3454

7, నేతాజీ రోడ్డు, రైల్వే స్టేషన్ దగ్గర తిరుపతి - 517501

మీరు తిరుపతి వచ్చినప్పుడు దర్శించండి. కొనండి.

ఇంగ్లీషు - తెలుగు - హిందీ నవల్సు. టూరిస్టు గైడ్సు. సెల్ఫ్ హెల్ప్ సైకో ఫిలాసఫీ సెక్సు స్వంత వైద్యం యోగ ఆటలు ఫొటోగ్రఫీ ఇతర భాషలు నేర్పేవి. పబ్లికేషన్సు డివిజను C.B.T, NCERT వగైరా వగైరా పుస్తకాలు ఎన్నెన్నో....

మేనేజరు : పెనుమత్స వెంకట కృష్ణమరాజు

సేల్సు కౌంటర్ :

ప్రతిభా ప్రియదర్శిని (రిజిష్టర్డు ఫరం)

రైల్వే స్టేషన్ బుక్ స్టాల్, తిరుపతి

పుస్తకాలు పుస్తకాలు పుస్తకాలు పుస్తకాలు పుస్తకాలు

పుస్తకాలు పుస్తకాలు పుస్తకాలు పుస్తకాలు పుస్తకాలు

SANDILYA

పతి తిరుపతి తిరుపతి తిరుపతి తిరుపతి తిరుపతి తిరుపతి తిరుపతి

భగవంతుడిమీద తోటివాళ్ళందరికీ నమ్మకం వుండాల్సిన అవసరం మీద నమ్మకం ఎక్కువ అనిపిస్తోంది. కారే రాజులు రాజ్యముల్ గలుగవే- వేదాంతం చూపుతున్నాడు.

చిన్నప్పుడు నేనూ నాటకాలు వేసేవాడిని. అయితే అవి సాంఘికం! ఆయన క్కూడా అందులో పరిచయం వుంది. అయితే అవి పౌరాణికం.

సాంఘికాల నటుడికి పాత్ర స్వభావం తెలిపే అవకాశం వున్నట్టు పౌరాణికాల వేషగాడికి వుండదు గదా! అయినా- ప్రేక్షకుడిని భ్రమలో ముంచడానికి పౌరాణికాల్లో వున్న సావకాశం సాంఘికంలో వుండదు.

ఎందుచేతనంటే—

పాత్రధారికీ ప్రేక్షకుడికీ పరిచితంగానివి పౌరాణికంలో పాత్రలు. అందువల్ల పాత్రధారి వాటి ఆహార్యాన్ని, స్వభావాన్నీ ఊహించుకుంటూ ప్రేక్షకుడి చేత ఊహింపచేయుటంలో ఓ సౌలభ్యం వుంది. అదే సాంఘికంలో అయితే- ఆ పాత్రల మీద ప్రేక్షకుడికి అప్పటికే ఓ ఊహ వుంటుంది. పాత్రధారి తన చుట్టూ మసిలే మనుషుల్నించి ఆ స్వభావాన్ని సేకరించుకుని- అనుకరించి- ప్రదర్శించడంలో ప్రేక్షకుడి ఊహకు తృప్తి నీయడంలో అపజయం పొందే అవకాశం ఎక్కువ. అందువల్ల ప్రేక్షకుడిని భ్రమలో ముంచడం కష్టమవుతుంది-

ఆ విధంగా చూస్తే- నటుడిగా ఆయనకున్న విశ్వాసం నాకు లేదేమో! నటన ముదిరి అదే బ్రతుకయిపోయి చిట్ట చివరికి ఆయన మామూలుగా జీవించడం మరిచిపోయాడా-? ఏమో!!

మా పాతా కొత్తా గొప్పతనంలు ఆయనకి చూపించాం!

మా కళాభిరుచిని ఆయన చేత గౌరవింపచేసుకున్నాం! మా గురించి అంచనా వేసుకునే అవకాశం ఆయనకు ఇచ్చాం! ఆయన గురించి మా అంచనాలు సరిచూసుకున్నాం! అప్పుడు అసలు విషయంలోకి వచ్చే అవకాశం యిచ్చాను.

మనం మనం సమానులం- అనిపించేట్టు చేసుకోటంలో- ఇద్దరమూ ఇంతవరకూ మా పాత్రలు సమర్థవంతంగా నిర్వహించాం-!

చల్లగాలి వీస్తోంది! వెన్నెల కాస్తోంది! ఊరు నిశ్శబ్దంగా వుంది!

ఆయన హఠాత్తుగా అన్నాడు- "మీరు చాలా అదృష్టవంతులు-"

"ఏ విషయంలో నంటారూ-?"

"అన్నింటా మా... అందులోనూ మీ ఆవిడ విషయంలో..."

"ఏమిటావిడ ప్రత్యేకత-?"

"ఎవరి ప్రత్యేకతయినా పోలిక తెస్తేనే తేల్తుంది-"

"తమ భావం నాకు అందలేదు."

"మా ఆవిడ! నా మొట్టమొదటి ఇబ్బంది...!"

"మొగుడూ పెళ్ళాల మధ్య ఆ మాత్రం శతృత్వం వుండకపోదు-"

"అంతలా తేల్చెయ్యకండి! మీ ఇంటి పద్ధతులు వేరు! మీ ఆవిడను మీరు మాట్లాడనిచ్చే విధానం వల్ల మీ పెత్తనానికి అంత యిబ్బందేం లేదు! మా తమ్ముళ్ళందరిదీ తలో దారీనీ-! ఈవిడ చిత్తం వచ్చినట్లు నోరు విప్పితే- మా తమ్ముళ్ళక్కూడా నేను లోకువయిపోతాను. తమరిదాకా వచ్చే వుంటుంది- మూడేళ్ళ క్రితం నేను కాస్త స్ట్రిక్టుగా వుంటే- అచ్చికాలూ బుచ్చికాలూ చెప్పి- మా జనార్దనమూ, లోకనాథమూ ఓ ఏడాది పాటు ఇంటి పెత్తనం జాయింటుగా తీసుకున్నారు. వాళ్ళు ఒరగబెట్టేది ఏమీ లేదని తేలిపోయాక మళ్ళీ కొత్త తాళాలూ అక్కవుంట్లూ నా చేతికి అందాయి- ఇదంతా మా ఆవిడ నోటి చలవ కాదంటారా-?"

"ఓ- అదంటారా?" అప్పుడే కొత్తగా అర్థం చేసుకున్నట్టు అన్నాను. మా రెండోవాడు అత్తయ్యా! అత్తయ్యా- అంటూ వాళ్ళ ఆవిడతో మాటలు కలపడం ఈ మానవుడికి తెలీదా-? అంతా నాటకం!

ఆయన కొంచెం నిట్టూర్చి-

"మా వాళ్ళకి పిల్లల్ని కనడమే పని! ఆపరేషన్లు చేయించుకోండిరా అంటే అలక! రోజు రోజుకీ ఖర్చులు పెరిగిపోతున్నాయి! వ్యవసాయమంటే వర్షాధారం! దైవాధీనం! పాలేర్లున్నారంటే గాది కింద పందికొక్కుల్లా తయారయారు. ఎవడిని తీసేస్తే ఏ కన్నాలు బయటపెడతాడో తెలీదు! వాళ్ళ జీతాలకి కూడా అప్పులు చేయాల్సొస్తోంది!..."

ఇలాంటి సొదలు వినివిని వున్నాను. కొత్తేం లేదు. అయితే నేను ఆసక్తి ప్రదర్శించకపోతే ప్రదర్శించే శక్తి నాకు లేదని ఆయన భావించటం నాకు ఇష్టం లేదు.

"అరే! ఆ మధ్య మన సహకార పరపతి సంఘంలో తమరు పెట్టుకున్న అప్పు మొత్తం ఇవ్వటానికి నా సమ్మతి తెలియబరిచానే!"

దొంగ దొంగని చూస్తున్నట్టుగా నవ్వి-

"మాలాంటి బడుగువాళ్ళమీద తమరి కరుణ ఎన్నడు తప్పిందిలెండి...! వ్యవసాయాభివృద్ధికని షరతుపెట్టారు గదా- అప్పులూ సొప్పులూ తీర్చుకోనిచ్చారా?"

నేనూ నవ్వి-

"ఇందాకా చెప్పారుగనక అంటున్నాను. ఇన్నాళ్ళూ మీరు ఊడుపుల సుందర సుబ్బరామయ్యగారితో సయోధ్యగా వున్నారు. మీరూ మీరూ కలిసి ఒప్పందాలు చేసుకొని సమస్యలు పరిష్కరించుకుంటూ అప్పూసొప్పూ ఇచ్చుకుంటూ ఒకరికొకరు అవుతున్నారనే సంతోషిస్తున్నాం! తమరు ఆశించినట్టుగా ఈ అప్పు- తమ అప్పులు తీర్చుకోడానికే ఇస్తే- ఊడుపులవారు ఒడ్డెక్కేస్తారు! మేం సముద్రంలోకి దిగిపోతాం! ఇందులో తమరికి అర్థం కానిదేముంది?"

నా నిర్మొహమాటమైన వ్యాఖ్యకి ఆయన మొహం మాడ్చుకోలేదు. అలాంటిచోటగదా హోదా బయట పడేది! హోదా వున్నవాడు నిసిరినంత సులువుగా లేనివాడు మాట విసరగలడా? అలాంటి నిర్మొహమాటం- హోదా వున్నోడి నడతకి వన్నెదిద్దితే- లేనోడికి పదరుబోతనపు రంగు పులుముతుందిగదా!

ఆయన గంభీరంగా నవ్వాడు-

"అటు ఊడుపులవారూ ఇటు మీరూ బానేవుంటారు- తమరివి పెద్ద కుటుంబాలు! మాలాంటి బడుగు కుటుంబాల వాళ్ళే మధ్యలో పోయేది"

నేను పెద్దరికపు నవ్వుతో హుందాగా అన్నాను-

"కాదనుకుంటాను! మధ్యలో బాగుపడేది మీరే! అటు వారూ ఇటు మేమూ మదుపుపెట్టేది తమరి భూముల మీదే! పండిందా- ఫలంలో వాటా మీతోపాటు మాకూ దక్కుతుంది! పోయిందా- మీ భూములు మీ దగ్గరే వుంటాయి. మా మదుపులు మాత్రం మట్టిపాలయి పోతాయి"

దానికి ఆయన నిబ్బరంగా జవాబిచ్చాడు.

"మీరు మాత్రం...? వెనకా ముందూ చూడకుండా మదుపు పెడతారా? ఏడాది తిరిగేసరికి మీ మదుపు వడ్డీల కిందా- ఖాయిదా కమీషన్ల కిందా సంత ఆశీళ్ళ కిందా మీ దగ్గరే వుంటుంది. మా అప్పులు మాత్రం మా దగ్గరే వుంటాయి"

నేను కొంచెం ముందకెళ్ళినట్టు గ్రహించాను- కాస్త తగ్గాను.

ఆకాశంలోకి చూస్తూ-

"వెన్నెల బావుంది కదూ-!"

"ఈ డాబామీద మరీ బావుంది..."


"మనం సన్నిహితులం! మరింత దగ్గరవాలంటే ఇద్దరమూ ఒక్కో అంగుళమూ జరుగుతూ వుండాలిగదా?"

"అయితే వెన్నెల బానేవుందిలెండి!"

అలా ఏకాభిప్రాయానికి వచ్చినట్టు భ్రమింపజేసుకున్నాక- ఎవరికి వీలయినంత స్వేచ్ఛగా వాళ్ళు నవ్వుకున్నాం!

ఏది ఎలాగున్నా ఆయనకీ ఓ హోదా వుంది. కొంతలో కొంత భూ వసతి వున్నవాడు. కొన్ని కుటుంబాలకన్నా దిగువగా వున్నా కొన్నిటికన్నా ఎగువగా కూడా వున్నావాడు-

"ఊడుపుల వారిదీ మాదీ ఒకే పద్ధతి కాదని తమకీ తెల్సు! మేం దావాల్నించి బయటపడి మా భూముల్ని స్వాధీన పరచుకునేసరికి దూళ్ళసావిళ్ళ దగ్గర్నుంచీ ఏ ఒక్కటీ వుండాల్సినట్టు లేవు! మన్యాలకుపోయి వెదురు తెచ్చుకుందామన్నా బండి సాయం చేసేవాళ్ళు కూడా లేరు. ఓ పక్క పక్కావాళ్ళ కుటుంబం! బండి బాటకు వదిలిన భూమి తమదేనని అటు కోర్టులో వాదిస్తూనే ఇటు మామీద



జొరావరీకి సిద్ధం! అలాంటి రోజుల్లో మేం అడిగిన వెంటనే- ఆయన లాభానికే అనుకోండి- మామీద జాలే అనుకోండి- మీ ప్రాబల్యం తగ్గించటానికనే భావించండి- వారు సాయానికి వచ్చారు; మా మేటం చేనులో చెరుకు గానుగ వారే ఇచ్చారు- మా చెరుకు తోటకి మిల్లుమీద ఆధారపడటం తప్పించారు- అది మర్చిపోటం మాకు సాధ్యమంటారా- సబబంటారా?"

ఆ ప్రశ్న నన్ను కాస్త చిక్కులో పెట్టింది-

ఫలానీవాడు చేసిన సాయం నువ్వు మర్చిపో- అంటే- ఆ తర్వాత ఎప్పుడయినా నే చేసే సాయం మర్చిపోయే అవకాశం ఇచ్చేసినట్టవుతుంది.

అలా అనక-

అదేమంత సాయం! అది ఓ సాయమేకాదు- అనాలి. అప్పుడు నేను సాయానికి కొత్త నిర్వచనం ఇవ్వాలి. అదేదో చేసి చూపించాలి.


అందుకు నేను ఈ క్షణంలో సిద్ధంగా లేనుగదా!

ప్రతిఫలాల స్థాయినిబట్టి సాయాలలో రకరకాల భేదాలున్నాయి- వాటిని అన్నింటినీ లెక్కలువేసి మదింపువేసి ఓ నిర్ణయానికి వచ్చి చేయాల్సిన సాయాన్ని ఒక్కమారుగా తేల్చేడం పద్ధతికి వ్యతిరేకం గదా!

"సాయం చేసినే వాళ్ళతోనే మీరు సయోధ్యగా వుండాలని భావించడం వల్లనే కాబోలు మన కుటుంబాల మధ్య ఈ ఎడం వుంది."

"ఎందుకు వుందో- ఎందుకు వుండాలో- తెలీటం లేదండీ బావగారూ! ప్రపంచంలో తెలుపూ నలుపూ మాత్రమే లేవు గదా!"

[illegible]




"కనుకనే- మనమధ్య రాకాపోకా పెంచుకుంటే మాటా మాటా కలబోసుకుంటే- ఒకరికొకరు దగ్గరయ్యే ప్రయత్నాన్ని ప్రారంభించిన వాళ్ళమవుతాం" -ఒకప్పటికి కాకపోతే ఒకప్పటికి మనమధ్య ఎడం తగ్గుతుంది."

ముందుగా అన్నది ఆయన గనక- "శుభం" అనడానికి నాకు అభ్యంతరం లేకపోయింది-

ఆ తర్వాత మా సంభాషణ మరి కొంతసేపు- దగ్గరయే ప్రయత్నాలమీద వాంఛనీయంగా ఆసక్తి చూపించుకోటంలో గడిచింది. ఒకరికొకరు నచ్చని విషయాలను ప్రస్తావించకుండా [illegible]

ఆయన సూచించాడు. అది నిజమేనంటూనే ఒకరి లాభాల దగ్గర ఒకరు వాదనకు దిగరాదని నేను స్పష్టం చేశాను. మేం మాట్లాడుకోదగ్గ విషయాలను మదింపు వేయటంలో మరికాస్త విశాల దృక్పథం అవసరమనుకున్నాం.

ఆ విధంగా మేం మరి కొంత చేరువయాం!

"ప్రస్తుతానికి నాకు అప్పు అవసరాలేం లేవు" అంటూ ఆయన స్పష్టం చేశాక నాకు వెన్నెల చల్లదనం తగ్గినట్టనిపించింది. మనవద్దకు వచ్చేవాడు చేయి జాపి వస్తాడని ఎదురు చూస్తున్నప్పుడు- సమానంగా మీసం దువ్వుతున్నట్టు వస్తే ఎలా వుంటుంది మరి?"

గమనించాడాయన. మొహం జాలిగా పెట్టాడు. తను తక్కువ స్థాయివాడినే అని నా కోసం ఒప్పేసుకున్న స్వరంతో- నా వెన్నెల చల్లదనం నాకు ఇచ్చేస్తూ-

"ఇది పూర్తిగా నా స్వవిషయం- మీరు సహకరించాలి-"

"చెప్పండి!"

"ఆ సత్యనాగాలు-"

"మళ్ళీ ఏవయినా కాలు దువ్వుతున్నాడా...?"

"దువ్వినా దువ్వుతాడు-"

దువ్వుతున్నాడా...?"

"ఏమో! వాడి ఆలోచనలు నాకెలా తెలుస్తాయిచెప్పండి."

"తమరు రోజూ చూస్తున్న మనిషి ఆ మాత్రం తెలీకుండా వుంటుందా?"

"ఇన్ని ఒప్పుకున్నాను గదా- ఇది ఒప్పుకోనంటారా? వాడి ఆలోచన్లు నాకు నిజంగానే తెలీవు."

"పోనీ వాడి కబుర్లూ- వాటితో వ్యవహారాలూ...?"

"పైకి అన్నీ బానే వున్నాయి. మా పొలాల్లోకి వాడి [illegible]


అత్యాధునిక సౌకర్యములుగల 30 ఏ.సి/నాన్ ఏ.సి రూమ్‌లు. ప్రతి రూమునకు టెలిఫోన్, 3 చానల్ మ్యూజిక్, అన్ని వేళలా వేడి/చల్లని నీళ్ళ సౌకర్యం. ఎయిర్ కండిషన్డ్ కాఫీ & భోజనశాల, ఎయిర్ కండిషన్డ్ మినీ కాన్ఫరెన్స్ హాల్ మరియు కారు పార్కింగ్ వసతి.



# హోటల్ న్యూ అరుణ

పార్కు రోడ్, మచిలీపట్నం

గ్రామ్స్: COMFORSTAY

**Phones: 2181 (3 lines)**

ఎత్తటం లేదు. ఎందుకో అందుకు కలగజేసుకొని ఇరుగు పొరుగు వాళ్ళం- గొడవలొద్దు బాబయ్యా- సర్దుకుపోదాం'' అంటూనే వున్నాడు.

''మరింకేం!''

మీ తరఫు మనిషి కదా అని మా బాధ తెలుసుకో జూడడం లేదు మీరు.'' నేను కాస్త ఆగాను. సన్నగా నవ్వు నా పెదాల మీద విచ్చుకొంది.

''ఇదేదో... 'మా' బాధ కాదూ- 'నా' అన్నట్టున్నారు.''

''సరిగ్గా గ్రహించారు తమరు'' అంటూ విప్పార్చి మొదలెట్టాడు.

'' నా కొంప గురించి తమ దృష్టికి రానిదేం వుండదు. ఒక్క మారుగా గాదెలు నింపేసి- ఎవరు కోరిన బట్టలు వాళ్ళకి ఇచ్చేసి- ఎవరి సరదాలు వాళ్ళకి తీర్చెయ్యటానికి నేనేం దేవుడిని కాదు గదా! పోతే- మా అన్నదమ్ములున్నారు- వాళ్ళ చూపంతా పెత్తనం మీదే. సందుదొరుకుతుందా- నా జుత్తు పీకేద్దామనే రకాలు. వాళ్ళేమీ చెయ్యకుండానే నా పనుల్లో లోపాలు కనిపెట్టేసి అల్లరి చేసి తాళాలు దొరకబుచ్చు కుందామని చస్తున్నారు.''

''వాళ్ళకి తెలీకుండా మీరేమయినా వెనకేసారా?''

''అబ్బే- ఆ విషయంలో దాచుకోటానికి వేరే ఏర్పాట్లు న్నాయిలెండి.''

''పక్కా నాగాలుకీ... మీరు ప్రస్తావించే దానికీ-''

''అక్కడికే వస్తున్నా-! పోతే మా వాళ్లలో ఓ గుణం వుంది. అది దుర్గుణమా సుగుణమా అనటంలో మీరు ఊదుపులవారూ విభేదిస్తారు! పై నుంచి ఎవడయినా మా కుటుంబం మీదకి వస్తే- మా వాళ్ళకి మా ఇంటి ప్రతిష్ట మీద దృష్టి పడుతుంది. వాళ్ళకి వీరావేశం వస్తుంది. అదో మత్తు. అందులో నా లోటుపాట్లు తాత్కాలికంగా కనుమరుగ వుతాయి. అప్పుడప్పుడు అలాంటి మత్తు మా వాళ్ళకి ఇవ్వడం పూర్తిగా నా వ్యక్తిగత అవసరం...''

ఎదురుగా కూర్చున్న మనిషి నాకన్నా ఏదో ఒక లక్షణంలో నన్ను మించినవాడని అర్థమవుతోంది. అది ఏమిటో స్పష్టంగా తెలీటం లేదు. నేను అబ్బురపడుతున్నట్టు ఆయన తెల్సు కోవటం నాకు ఇష్టం లేదు. అందుకే వెంటనే అన్నాను.

''అయితే...?''

నన్ను కనిపెట్టాసాడు. కనిపెట్టనట్టు అన్నాడు ''పక్కా నాగాలుగాడితో చిన్న గొడవ వచ్చిందనుకోండి! ఉదాహరణకి అనుకోండి-''

మబ్బుతెర విడినట్టు విడిపోతోంది.

''గొడవెలా వస్తుందీ...'' అన్నాను నవ్వుతూ.

''ఎలా వస్తాయి...? వస్తాయి!'' ఆయన నవ్వాడు.

అర్థమయింది- తెచ్చుకుంటే కూడా గొడవలు వస్తాయి.

''మీకూ, ఆ నాగాలుగాడికీ వున్న లింకులు తెగ్గొట్టేసు కొని- మాతో పెంచుకోమనేటంత పెద్ద కోరిక కోరేటంత తెలివి తక్కువ వాడిని కాదని-''

''బలేవారే! అందకు మీ ఊదుపుల వారు ఒప్పు కుంటారా!''

''పోతే- మీ మాట సాయంలోనూ, చేతిసాయంలోనూ కాస్తంత న్యాయ దృష్టి వుంచాలి! అదీ నా కోరిక!'' నే విసిరిన మాట పట్టించుకోనట్టే అన్నాడు. మరింత వినయంగా గొంతు మార్చి - సన్నిహితులు తప్పులు చూపించే ధోరణిలో అన్నాడు.

''అటు కోర్టుకు వెళ్ళినా మీరు వత్తాసుంటారు- ఇటు బల ప్రదర్శన చేయాల్సొచ్చినా మీ కుర్రాళ్ళుంటారు... మీరు కాస్త...''

పూర్తిగా అర్థమయింది. ఓ నిర్ణయానికి రాటానికి నాకు ఎక్కువ సమయం పట్టలేదు.

ఆయనకి కావల్సింది గొడవ ఒక్కటే కాదు. నా న్యాయ దృష్టి కూడా కావాలి. అంటే ఆయనకి ఆ గొడవలో విజయం కావాలి. లేదా- అపజయం వల్ల ఆయన పరిస్థితి మరింత చెడుతుంది. పోతే- మధ్యలో నేను నిలబడి ఎంత రాజీ ముసుగు వేసినా- ఈయన జయం ఆ పక్కా నాగాలుకి అపజయమే అవుతుంది! వాడి అన్నలంతా ఈ బండి బాట తగువుల్లోనే చేతగాని వాళ్ళుగా పేరు పడ్డారు. అని గ్రహించే నాగాలు గొడవకి తగువుల్లోనే చేతగాని వాళ్ళుగా పేరు బడ్డారు. అది గ్రహించే నాగాలు గొడవకి దిగడం లేదు. ఇప్పుడు గనక వాడు గొడవలో పడ్డాడా... చేతి చమురూ వదుల్తుంది. పెత్తనానికీ ముప్పువస్తే రావచ్చు...! వాడి పెత్తనం పోతే మాకు వచ్చిన నష్టమేమీ లేదు! ఆ కుటుంబం బలహీనమయితే ఈయనా, ఆయనతో పాటు ఈయన కుటుం బమూ బలపడిపోతాయి! దాంతో అటు ఊదుపుల వారు బలపడిపోతారు.

అయినా- మనం మన స్టాండ్ తెలియనియ్యాలి గాని తేల్చి చెప్పకూడదు గదా! ఈయనతో గొడవ లేకపోతే ఆ నాగాలు గాడు మన మీద ఇంతగా ఆధారపడడు గదా! ఆ బెదురు వాడికీ ఈయనకీ వుంచాల్సినదే గదా!

నేను నవ్వకుండా అన్నాను-

''చూసీ చూడనట్టు ఊరుకోమంటారు-''

''అంతే... అంతే...''

ఆ సమయంలో ఆయన నటించలేక పోయాడు. అంతరంగం అవగతం చేసుకున్న భగవంతుడి ముందు భక్తుడిలా ఆతృతగా వున్నాడు.

నేను తేలికగా నవ్వాను.

''మీకెలాంటి మాటా ఇవ్వలేను. ఆలోచించవలసిన ఓ విషయంగా అంగీకరిస్తున్నాను. మీరు మితిమీరి ఆశించే టంత తెలివి తక్కువ వాళ్ళు కారనేఅనుకుంటున్నాను. మీరు కొంత ఆశించవచ్చని మాత్రం సూచించగలను.''


ఆయన నన్నెలా తీసుకున్నాడో నాకు తెలీదు.

మరుసటిరోజు సగౌరవంగా ఇంద్రగంటాయన వెళ్ళి పోయాడు.

ఆయన యాత్ర జయప్రదమయినట్టు అటు వాళ్ళ ఆవిడా ఇటు మా ఆవిడా చెప్పుకుంటున్నారు.

ఆ విధంగా పదేళ్ళ తర్వాత మా పునస్సంధానం మరో మారు ముగిసింది.

# కన్నె పిల్ల



ఏ దృశ్యమో
ఆ గుండెను
గోటితో మీటిన
సితారు తీగలా
పలికిస్తుంది.
ఉదయపు గాలిలో
భుజం తట్టి నవ్వే
అత్తరు పూవులా
ఆ హృదయ వీథిలో
ఓ నిమిషం స్వప్న శారికలు
సుందరంగా ఎగురుతాయి.
చచ్చి బ్రతికిన
గుండె గూట్లో
నీరవాక్రోశ రవంతో
మురికి పట్టిన కోర్కె
నీటి చుక్కను విచలింపజేస్తుంది.
పైట కింద
పావురాలు ఎగురుతుంటే
పరుగెత్తే వంశీ రవాలు
నరాల్లో తీయగా ప్రవహిస్తూ-
విశ్వపు వీథిలో
ప్రకృతి రహస్యాన్ని దాచుకొని
చెమ్మగిల్లిన ఆ కళ్ళు
అనాది కాంక్షా లిప్తమైన
పుత్తడి దారాల్ని వడికే
జంట రాట్నాల్లా...!
స్నిగ్ధమైన మునిమాపుల్లో
ఆకాశం పందిరి మంచం మీంచి
జారిపడే పట్టు పూవుల్లా
పాలరాతి సౌధం మీద ఎగిరే
జార్జెట్ కేతనంలా
గుండె జారి
దోసిట్లో పడేట్లు కదిలే
నీలి కుంతలాలు
ఆమె జీవితం
బోగన్ విల్లా పూవులా
కదిలీ కదలని తీయని ఊహ-
ఆమె
ఏ జీవితక్షణంలోనో ప్రవేశించే
ఓ నక్షత్ర రేఖ

- కౌనకంచి లక్ష్మీనరసింహారావు.